రాతి క్రషర్ల నిర్మాణాలతో చెరువులు కనుమరుగు

విశాలాంధ్ర - వేపాడ: ప్రస్తుతం మూడు పువ్వులు ఆరు కాయలుగా చలామణి అవుతున్న (మైనింగ్) గనుల వ్యాపారాలు పలుకుబడి ఉన్న వ్యాపారవేత్తలు తమదైన శైలిలో రాతి క్రషర్‌లు నిర్మాణాలపై దృష్టి సారించి వాగులు, వంకలు, చెరువులను చూడకుండా రాతి క్రషర్ నిర్మాణాలు చేపట్టి కాసులు సంపాదిస్తున్నారు. మండలంలోని వావిలపాడు రెవెన్యూలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ బంధలకు ఆనుకొని అక్రమంగా రాతి క్రషర్ నిర్మాణాలు చేపట్టి వారి ఇష్టానుసారంగా క్రషరుతో మైనింగ్ పనులను చేసి తద్వారా వచ్చిన మట్టి దుమ్మితో ప్రభుత్వ బంధలు కప్పేసి రైతులకు సాగునీరు అందకుండా వారి వ్యాపారాలు సాగిస్తున్నారు. వావిలపాడు రెవెన్యూలో సర్వే నంబరు 99 సబ్బవరపు బందకి అనుకొని సిర్ల రామా అండ్ కో కంపెనీ రాతి క్రషర్ నిర్మాణం చేపట్టగా సర్వే నంబరు 96లో కుబిరెడ్డి బందకు ఆనుకొని ఉన్న జిరాయితీలో ఎన్.కే.సి. సంస్థ రాతి క్రషర్ ఏర్పాటు చేసి క్రషరుకి రాతి మెటీరియల్ వేసేందుకు ర్యాంపులు వేసి చెరువులో మట్టి పడే విధంగా చేసినా అటు (ఇరిగేషన్) జల వనరుల శాఖ

పంటలకు ప్రశ్నార్థకంగా సాగునీరు
పట్టించుకోని జల వనరుల శాఖ, రెవెన్యూ అధికారులు

ఇటు రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ బంధలు ఉన్నచోట ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం 1 కిమీ పైగా దూరంలో రాతి క్రషర్ల నిర్మాణాలకు అను మతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్ప టికైనా సంబంధిత (ఇరిగేషన్) జల వనరుల శాఖ ఉన్నతాధి కారులు, రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ బంధలకు ఆనుకుని ఉన్న రాతి క్రషర్ల నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ బంధలను కాపాడాలని గ్రామస్తులతోపాటు ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ శాఖ డి.ఇ.ఇ శ్రీనివాసరావుని వివరణ కోరగా వావిలపాడు రెవెన్యూలో ప్రభుత్వ బంధలకు ఆనుకొని రాతి క్రషర్ల నిర్మాణాలు చేపట్టినట్టు తమ దృష్టికి రాలేదని వివరణ ఇచ్చారు.

ఉపాధి హామీ చట్టంకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలి

బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అలమండ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉపాధి హామీ చట్టమునకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ఉపాధి వేతనదారుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అమర్ భవన్‌లో వీటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. వామపక్ష ప్రజా సంఘాల ఐక్య ఉద్యమ పోరాటాలతో జాతీయ ఉపాధి హామీ పథకానికి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పని చెప్పని కాలానికి నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌ను రద్దుచేసి రెండు పూటలా పని కాకుండా ఒక పూట పని ఉండేలా చూడాలన్నారు. ఉపాధి హామీ వేతనదారులకు వేసవి అలవెన్స్ మజ్జిగ, మంచినీరు, తట్ట తదితర అలవెన్సులు ఇవ్వాలని, పని ప్రదేశంలో మెడికల్ కిట్టు టెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఉపాధి కూలీకి 200 రోజులు పని కల్పించి కూలీ వేతనం 600 రూపాయలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు కాళ్ల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోనెల అప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, ఎన్.సి.సి విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం, గ్రంధాలయ ఉద్యో గుల సంయుక్త ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ 344వ వర్ధంతిని గ్రంథాలయంలో నిర్వ హించారు. శివాజీ మహారాజు యొక్క స్వతంత్ర స్ఫూర్తి అజరామరం అని ఆయన ధ్యేయాలను విద్యా ర్థులు అలవరుచుకోవాలని గ్రంథాల యాధికారిణి డా.ఎల్.సత్యవతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్నేహ, అన్న నేహా థామస్, యశోద, హారిక, హిమజ, నవీన్, నిఖిల్, సాయికుమార్‌లు శివాజీ మహారాజు నుంచి ధైర్య సాహసాలను, దేశభక్తిని అలవర్చుకోవాలని ప్రసం గించారు. సత్య సంస్థల అధినేత బొత్స సత్యన్నారా యణ, సెక్రటరీ కరెస్పాండంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి తమ సందేశాలను పంపించారు. కార్య క్రమంలో కళా శాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, కళా శాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ మూర్తి, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సతీషకుమార్ పాల్గొన్నారు.

పెరిగిన ధరలతో ప్రజలపై తీవ్ర భారం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిపోయాయని, పెరిగిన ధరలతో ప్రజలు, ఉద్యోగాల కల్పన లేక నిరుద్యోగులు తీవ్రంగా సతమత మవుతున్నారని టీడీపీ నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ అన్నారు. శృంగవరపుకోట మండలం గోపాలపల్లి గ్రామంలో సర్పంచ్ ఆదారి మహేశ్వరరావు అధ్యక్షతన 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత కృష్ణ మాట్లాడుతూ ప్రజలపై భారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్, మండల కార్యదర్శి జుత్తాడ రామసత్యం, నాయకులు ఎం.మంగరాజు, ఎర్రినాయుడు, ఆదారి మహేష్ (గోపాలపల్లి సర్పంచ్), వసి మాజీ సర్పంచ్ కోరుకొండ శ్రీనివాసరావు, వినాయకపల్లి సర్పంచ్ సన్యాసినాయుడు గనివాడ, కిలపర్తి హరి, శ్రీనురాజు (రాజీపేట), లగుడు వెంకటరావు, లగుడు ఎర్రినాయుడు, కే.సత్యనారాయణ (ధర్మవరం), గోకాడ వెంకటరావు (గ్రెరమ్మపేట), రవివర్మ(రాజీపేట) పాల్గొన్నారు.

బొబ్బిలి క్రీడాకారిణికి బేబినాయన అభినందన

విశాలాంధ్ర - బొబ్బిలి: రాజస్థాన్ రాష్ట్రం కోటాలో 28,29,30,31 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో బొబ్బిలి క్రీడాకారుణి బి.యశస్విని సబ్ జూనియర్ విభాగంలో అండర్ 20 కేజీ వెయిట్ కేటగిరిలో కాంస్య పతకాన్ని సాధించిందని బొబ్బిలి తైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. విజయనగరం జిల్లా తైక్వాండో కోచ్ సిహెచ్ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరుపున ఆమె పాల్గొంది. జాతీయ స్థాయిలో కాంస్య పతకాన్ని సాధించడం పట్ల బొబ్బిలి తైక్వాండో క్లబ్ ప్రతినిధి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబినాయన ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - రామభద్రపురం: 26వ నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడని స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా కేంద్రం యాట కన్నారెడ్డి కాలనీకి చెందిన గుగ్గులోతు రాములు అలియాస్ రాములు నాయక్ (53) నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి సిమెంట్ లోడ్‌తో వస్తుండగా మండల కేంద్రంలో పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. డ్రైవరు క్యాబిన్లో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని శవ పంచామ నిమిత్తం మృతదేహాన్ని బాడంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అన్నారు.

యూత్ ఫౌండేషన్ సేవలు అమోఘం

విశాలాంధ్ర - డెంకాడ: విజయనగరం యూత్ ఫౌండేషన్ సేవలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ కొనియాడారు. మండలంలోని జొన్నాడ గ్రామం లెండి ఇంజనీరింగ్ కళాశాలలో జెడి ఫౌండేషన్, లెండి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా జేడీ ఫౌండేషన్ అధినేత, మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ విచ్చేసి రక్తదాతలను అభినందించారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్‌ను శాలువా, షీల్డ్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి, రాయల్ క్యాబ్స్ శరత్, వాసు, కళాశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌ను నాశనం చేసిన వైసీపీ

విశాలాంధ్ర - చీపురుపల్లి: ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసిందని చీపురుపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున ఆరోపించారు. కర్లాం గ్రామంలో పల్లె నిద్ర చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము అధికారంలోకి రాగానే తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, బాణాన రామకృష్ణ నాయుడు, దుగ్గి మల్లేశ్వరరావు, కెల్ల రామారావు, దుగ్గి రామకృష్ణ, బాణన రాము, మహంతి అప్పలనాయుడు, అరతి సాహు, సారిక మోహన్, శనపతి శ్రీనివాసరావు, పనస మణికంత, దన్నాన సూరప నాయుడు, మీసాల నవీన్, గొర్లె లక్ష్మణరావు, గడే సన్యాసప్పల నాయుడు, సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

విశాలాంధ్ర - గుర్ల: వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, కె.వి. సూర్యనారాయణ రాజు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మండలానికి సంబంధించిన క్రాస్ ప్రోగ్రామ్ వాహనాన్ని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కళ్యాణి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతీ అధికారి వారి శాఖ యొక్క ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు తయారు చేసుకొని వుంచుకోవాలని, ఎవరైనా స్పందనలో అర్జీలను సమర్పించిన వెంటనే పరిష్కారం చేసి అర్జీదారుని సంతృప్తి పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆయా, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి
ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ప్రవంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయా, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్స్ ఆయా స్లీపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కె ప్రవంతి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలో శుభ్రం చేయుటకు ఆయాలను నియమించడం జరిగిందని వీరికి కేవలం ప్రభుత్వం 6000 రూపాయలు వేతనం ఇవ్వడం అన్యాయం అన్నారు. పారిశుద్ధ్య కార్మికులుగా వీరిని గుర్తించి పారిశుద్ధ్య కార్మికులకు వర్తించే జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పాత వేతనాలు వెంటనే విడుదల చేయాలని, 100 మందికి పైగా ఉన్న విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో అదనంగా మరో ఆయాను ఏర్పాటు చేయాలన్నారు. 108 జీవో ప్రకారం 11,500 వేతనం ఇవ్వాలని, ఆయాలపై విద్యా కమిటీ కమిటీ ప్రమేయం లేకుండా ఒక్కసారి నియమించిన ఆయాను 62 సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు తొలగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పెంకి లక్ష్మి ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

హుదూద్ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలి
సీపీఐ ఎస్.కోట నియోజకవర్గం కార్యదర్శి దేగల అప్పలరాజు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జామి మండలం అల మండ గ్రామంలో ఉన్న హుదూద్ కాలనీ ప్రజల సమ స్యలను పూర్తిస్థాయిలో పరిష్క రించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలమండ హుదూద్ కాలనీ పోరాట కమిటీ నాయకులు, సీపీఐ ఎస్.కోట నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు మాట్లాడుతూ హుదూద్ తుఫాను వల్ల నష్టపోయిన వారిని గుర్తించి ఇటీవల కాలంలో 160 మంది లబ్ధిదారుల్లో 135 మందికి లాటరీ ద్వారా అధికారులు ఇల్లు కేటాయించడం జరిగిందని, అయితే మిగిలి ఉన్న 25 మంది లబ్ధిదారులకు మరణించిన వారసులకు ఇల్లు కేటాయి ంచాలన్నారు. ఇల్లు అన్ని రిపేర్లు చేయించాలని మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాల న్నారు. వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. 1, 2,7,8 బ్లాక్ల మధ్య రోడ్డుపైన నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మి తదితర బాధితులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణా చర్యలు భేష్
నేషనల్ చైల్డ్ రైట్స్ సంస్థ సభ్యులు డాక్టర్ ఆనంద్

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలు అభినందనీయమని నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సభ్యులు డాక్టర్ ఆర్.జి.ఆనంద్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి స్వాగతం పలికారు. బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి పెట్టామని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతోందని, చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని కలెక్టర్ అన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణా సంస్థ ఛైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా ఛైర్మన్ హిమబిందు, డీఆర్ఓ ఎం.గణపతిరావు, ఐసీడీఎస్ పీడీ బి.శాంతకుమారి, జెడ్పీ సీఈఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, సీపీఓ పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మే 15 నాటికి సర్వే రాళ్ళను పాతాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో మే 15 నాటికి సర్వే రాళ్ళు పాతాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. డివిజన్, మండల అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పలు అంశాలను సమీక్షించారు. సర్వే రాళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయాలని, డివిజనల్, మునిసిపల్ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ పక్కాగా ఉండాలన్నారు. మానస సరోవరం పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. మేజిక్ సోక్ పిట్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్ర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి సత్యనారాయణ, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి రాజ కుమార్, విద్యాశాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మృతులు కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కొమరాడ: గత రెండు రోజుల క్రితం మండలంలో భారీ వర్షం, ఈదురుగాలులు వీయడంతో చెన్నకేశల పంచాయతీ సర్వపాడు గ్రామంలో ఇల్లు

గోడ పడిపోవటంతో జీలకర్ర మాణిక్యం, కె.శంకర్రావు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం కురుపాం నియోజకవర్గం టీడీపీ నాయకులు రెండు మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం చేశారు. మాజీ గ్రంథాలయ చైర్పర్సన్ దత్తి లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మృతులు కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి సత్యం నారాయణ, బిడ్డిక పద్మావతి, పువ్వల లావణ్య, మరడాన వెంకటనాయుడు, మీసాల శశిభూషణ్‌రావు, శిష్టు క్రిష్ణమూర్తి నాయుడు, రాజాను రాము, నాగేశ్వరరావు, కొండలరావు, దాలి నాయుడు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స శిబిరాలను డీఐఓ పరిశీలన

విశాలాంధ్ర - బెలగాం: పట్టణంలో పలు పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స శిబిరాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. జగన్నాథరావు సూచనల మేరకు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందితో ప్రథమ చికిత్స శిబిరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా డీ హైడ్రేషన్, వికారం, గ్యాస్ట్రిక్ సమస్యలు, తలనొప్పి, జ్వరం మొదలగు సమస్యలకు ప్రాథమికంగా అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేశారని, పరీక్షలు ముగిసేంత వరకు శిబిరాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

6న సీపీఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఈనెల 6వ తేదీ గురువారం ఉదయం పది గంటలకు స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహిస్తున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు కూరంగి మన్మదరావు, తోట జీవన్నలు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పి. కామేశ్వరరావు పాల్గొంటున్నారని తెలిపారు.

పి.లేవిడిలో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - కురుపాం: మండలంలోని పి.లేవిడిలో యంగ్ స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుహృదయ దేవాలయం ప్రక్కనే ఏర్పాటు చేసిన శిబిరానికి కంటి సమస్యలతో బాధపడుతున్న 200 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వీరిలో 30 మందిని శస్త్ర చికిత్సకు శంకర్ ఫౌండేషన్‌కు తరలించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం ఎస్సై షణ్ముఖరావు, యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పి.స్వరాజ్, అమర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కృషి చేయాలి
గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు రూరల్: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ విజయానికి కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సోమవారం నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకులు, మండల కన్వీనర్‌లతో తన నివాసంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన రాజ్య మేలుతుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన టీడీపీని గెలిపించేందుకు ప్రజలంతా కంకణం కట్టుకున్నారన్నారు. పాచిపెంట మండల పార్టీ అధ్యక్షునిగా ముఖి సూర్య నారాయణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారని అన్నారు. సూర్యనారాయణను మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.పి.భంజ్‌దేవ్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాలూరు పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, సాలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఆమదాల పరమేష్, మక్కువ టీడీపీ అధ్యక్షులు గుళ్లవేణు, మత్స శ్యామ్ పాల్గొన్నారు.

నిలువ నీడ కోల్పోయిన నిరుపేదలు

సహాయం కోసం బిత్తర చూపులు...

విశాలాంధ్ర - కురుపాం: రహదారి విస్తరణ పుణ్యమా అని అభివృద్ధి జరుగుతుందనే ఆనందం కంటే...అత్యంత నిరుపేదలైన రెండు కుటుంబాలకు నిలువ నీడ కూడా లేకుండా పోయిందన్న బాధ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. కురుపాం ఊరిని నమ్ముకుని సుమారు ఐదు దశాబ్దాల క్రితం వలస వచ్చిన గిరిజనుడు మొండి క్రిష్ణ తాను నేర్చుకున్న బైక్ మెకానిజంనే వృత్తిగా చేసుకుని జీవితం గడుపుతూ గతంలో దాతలు సహాయం, తన కష్టార్జితంతో జిసిసి గోడకు ఆనుకుని చిన్న రేకుల షెడ్డు వేసుకుని అక్కడే నివాసం, మెకానిక్ పనిచేసుకుంటూ భార్య సావిత్రితో కలిసి జీవిస్తున్నారు. రహదారి విస్తరణలో ఉన్న చిన్న పాటి ఇళ్ళు కూడా ధ్వంసమైంది. గత్యంతరం లేక జిసిసి గొడౌన్‌లో తాత్కాలికంగా తలదాచుకుంటున్నారు. అలాగే తల్లిదండ్రులు లేని మరో నిరుపేద ఒంటరి మహిళ బొంగు మంగమ్మ దాసరి వీధిలో ప్రధాన రహదారి ఆనుకుని తాతల నుంచి వస్తున్న సొంత పెంకుటింటిలో ఒంటరిగా నివాసం ఉంటోంది. ఈమెకు ఉన్న ఏకైక ఆస్తి ఆ ఇళ్ళు ఒక్కటే... వ్యవసాయ కూలి పనులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వికలాంగ పింఛన్‌తో జీవనం గడుపుతూ ఉంది. నేడు జరిగిన రహదారి విస్తరణలో బాత్రూమ్ మినహా మిగిలిన ఇళ్ళు మొత్తం పోవడంతో సర్వం కోల్పోయింది. నిలువనీడ లేక బందువులు దయా దాక్ష్యణ్యాలతో తలదాచుకున్న ధీన స్థితి. ఈ రెండు కుటుంబాలూ సహాయం చేసే ఆపన్న హస్తం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. స్థానిక ప్రభుత్వ అదికార యంత్రాంగం, ఎమ్మెల్యే చొరవ చూపించి ఇళ్ళు నిర్మించి ఆదుకోవాలని కోరుతున్నారు.

లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించిన టిడ్కో ఛైర్మెన్ జమ్మాన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని లక్ష్మీపురం గ్రామాన్ని రాష్ట్ర టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ సోమవారం సందర్శించారు. చెరకు కర్మాగారం ఎత్తివేతపై రైతులు నిలదీశారు. ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగార పరిధిలోని చెరకు సంకీలి వైపు తరలించి దళారుల ప్రమేయంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తెలిపారు. గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సత్యవతి, ఎంపీటీసీ పార్వతమ్మ గంగునాయుడు ఇతర గ్రామపెద్దల ఆహ్వానం మేరకు సందర్శన చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి రోడ్డు సదుపాయాలను అక్కడి రైతులు, నాయకులతో కలిసి పరిశీలించి, అవసరమైన చోట వెనువెంటనే బాగుచేసే విధముగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగునాయుడు, శ్రీనివాస్ పువ్వల అప్పారావు, రాము, మాజీ సర్పంచ్ గాజాపు వెంకట నాయుడు, చప్ప ఉమా మహేశ్వరరావు, గవర చిన్నంనాయుడులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం: ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం: మన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్‌లు స్పందన కార్యక్రమంను నిర్వహించారు. ప్రతీ పిటీషనరుతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను

తెలు సుకున్న జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బందికి తెలియజేశారు. నిర్దిష్ట గడువులోపు ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్క రించాలని ఆదేశించారు. సోమవారం 14మంది నుండి స్పందనా ఫిర్యాదులు స్వీకరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దిశా డీఎస్పీ ఎస్.ఆర్.హర్షిత, ఏఆర్ డీఎస్పీ బి. నాగేశ్వర రావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎన్‌వి. ప్రభాకర్, డి.సి.ఆర్.బి, ఎస్ఐ పి.దినకర్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తులను మార్కెట్ ఆశీల నుంచి తప్పించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మున్సిపల్ మార్కెట్ ఆశీల వసూళ్ల నుంచి తప్పించాలని, చేపల మార్కెట్లో సమస్యలను పరిష్కరించాలని రహదారి, నీరు, కరెంట్, షేడ్స్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు జివి రమణ మాట్లాడుతూ ఈ మార్కెట్‌కు చుట్టుపక్క రైతులు కొమరాడ మండలం నుండి పార్వతీపురం మండలం నర్సిపురం పెద్దబొండపల్లి, గరుగుబిల్లి మండలం, వీర ఘట్టం మండలం నుండి వివిధ గ్రామాల నుండి వస్తున్న రైతులు ఇప్పటికే మార్కెట్లో వ్యాపారాలు చేసుకుంటున్నారని మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు ఆశీలు పెంచడం అది ఒక్కసారిగా పది రూపాయలు పెంచడం కాంట్రాక్టర్ కు బావ్యం కాదు కావున పెంచిన ఆశీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. తక్షణమే అధికారులు స్పందించి మున్సిపల్ మార్కెట్లో సమస్యలు పరిష్కరించాలన్నారు. పెంచిన ఆశీలను ఉపసం హరించుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, బంకురు సూరిబాబు ఉన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రం వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విక్టరీ హైస్కూల్, కొండ గంగుపూడి గిరిజన ఆశ్రమ పాఠశాల కేంద్రాలలో సోమవారం నుండి నిర్వహిస్తున్న పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మూడు కేంద్రాల్లోనూ శతశాతం విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి తెలిపారు. కొండ గంగపూడి గిరిజన ఆశ్రమ పాఠశాల కేంద్రంగా నిర్వహిస్తున్న ప్రతి పరీక్షలను మండల తహశీల్దార్ ఎస్.కృష్ణంరాజు ఆకస్మికంగా పరిశీలించారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర - పార్వతీపురం /గరుగుబిల్లి: గరుగుబిల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 18 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్.టి.సిలో ఉచిత ప్రయాణం ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశామని, 210 పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఆయన చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్యశిబిరాలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ అన్నారు.

5న జిల్లా కలెక్టరేట్ కొత్త గేట్, ప్రహరీల ప్రారంభం

విశాలాంధ్ర - పార్వతీపురం: కొత్త జిల్లా ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా బుధవారం కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ గేటును, ప్రహరీలను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్నదొర ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఎస్.కోటలో జైభారత్ సత్యాగ్రహం దీక్ష

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించనున్న జై భారత్ సత్యాగ్రహం దీక్షలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు హెచ్.సన్యాసిరావు (నానాజీ) పేర్కొన్నారు.

జాకేరులో భారీ కింగ్ కోబ్రా హతం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో సోమవారం రాత్రి భారీ గిరినాగును హతమార్చారు. గ్రామానికి చెందిన సుంకరి తాతారావు సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తన కళ్ళంలో సుమారు 15 అడుగుల గిరినాగు సంచరించడాన్ని గమనించి ప్రాణ భయంతో చుట్టుపక్కల రైతుల సహాయంతో గిరినాగును హత మార్చాడు.

ఇంగిలాపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా మజ్జి శైలజ

విశాలాంధ్ర - దత్తిరాజేరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు చేతులమీదుగా సోమవారం ఇంగిలాపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా మజ్జి శైలజకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఏపీవో వెంకటప్పల నాయుడు పాల్గొన్నారు.

పాత బగ్గాములో ఉపాధి హామీ పనులు

విశాలాంధ్ర - గజపతినగరం: మండలంలోని పాత బగ్గాం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ లంక పద్మావతి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూలీలు గిట్టుబాటు ధర లభించేలా పనులు చేసుకోవాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త వేతనంతో కూడిన ధర వచ్చేవరకు పని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లంక చిన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ప్రజలు ఛీ కొడుతున్నారు

విశాలాంధ్ర - గజపతినగరం: వైసీపీని ప్రజలు ఛీ కొడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. గజపతి నగరంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాయలసీమ, కడప ఉత్తరాంధ్రలో వేపాడ చిరంజీవిరావుకు అత్యధిక మెజార్టీతో ఓటు వేసిన పట్టభద్రులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక సత్యనారాయణ, లంక చిన్నమనాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దూర విద్యా కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలి

విశాలాంధ్ర - బెలగాం: విజయనగరం కేంద్ర ఎంఆర్ కళాశాలలో గల (ఆంధ్రా యూనివర్సిటీ) దూర విద్యా కేంద్రాన్ని మూసివేసారని తిరిగి ప్రారంభించాలని కోరుతూ పలువురు గిరిజన సంఘాల నేతలు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ స్పందనలో ఐటిడిఎ పిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో చదువుతున్న విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ప్రభుత్వం విద్యార్థులకు మోసం చేసిందని గిరిజన విద్యార్థులు ఈ దూర విద్యా కేంద్రం ద్వారా విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎత్తి వేయడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు పల్ల సురేష్, దుక్క సీతారాం, ఆరిక చంద్రశేఖర్, చుక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్సార్ ఆసరా పంపిణీ

విశాలాంధ్ర - రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలంలో 1408 డ్వాక్రా సంఘాలకు గాను 15 లక్షల 17 మందికి 10 కోట్ల 32 లక్షల 1285 రూపాయలు మూడవ విడత వైయస్సార్ ఆసరా లబ్ధి చేకూరినట్లు ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆసరా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు.

సారా కేసులో పట్టుబడిన వాహనాలు వేలం

విశాలాంధ్ర - కురుపాం: ఎస్ఈబి దాడుల్లో నాటుసారా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఒక బొలేరో, ఐదు ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎస్ఈబి సబ్ ఇన్స్పెక్టర్ బివిఎస్.భూషనరావు తెలిపారు. బొలేరో 90000, హిరోహెూండా పేసన్ 1800, హెూండా పేషన్ 2000, బజాజ్ కాలిబర్ 1500, సూపర్ స్లెండర్ 30000, టివిఎస్.ఎక్సెల్ 17000, ఆశక్తి గల అభ్యర్థులు 4వ తేదీ 11గంటలకు ఎస్ ఈబి స్టేషన్ కు వచ్చి పేరు నమోదు చేసుకుని అడ్వాన్స్ 2వేల రూపాయలు చెల్లించి టోకెన్ తీసుకుని వేలంలో పాల్గొనాలని సూచించారు.

స్పందన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన వినతులు త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ రాబర్ట్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజీ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ప్రభాకర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టిబాబు, జి సి సి డివిజనల్ మేనేజర్ వీరేంద్ర కుమార్,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి ఈశ్వరరావు, జిల్లావిద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్, జిల్లా ప్రణాళిక అధికారి వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలో 44వ డివిజన్ అయ్యన్న పేటలో 4 లక్షల రూపాయలతో చేపట్టనున్న పైపు లైన్లు ఏర్పాటు పను లకు మేయర్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకు స్థాపన చేశారు. అయ్యన్నపేటలోని రాజవీధి, కొత్త వీధి ప్రాంతాలలో పైప్ లైన్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గ హంగులు ఏర్పాటు చేసేందుకు నగరమంతా అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయన్నారు. శంకుస్థాపన వారోత్సవాల పేరిట మూడున్నర కోట్ల రూపాయలతో 50 పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, స్థానిక కార్పొరేటర్ సైలాడ ఈశ్వరమ్మ, జోనల్ ఇన్చార్జ్ లు దూబే, తమ్ము, కోఆప్షన్ సభ్యులు రహీం, వైసీపీ నాయకులు సైలాడ సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర - చీపురుపల్లి: మండలంలోని రావివలస, మెట్టపల్లి, కర్లాం, నిమ్మలవలస, పత్తికాయవలస సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రచార సామాగ్రి పంపిణీ చేశారు. చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చైర్మన్ దన్నాన జనార్దన, మండల కన్వీనర్ సువ్వాడ అప్పలనాయుడు తదితరులు హాజరై మాట్లాడారు. 7వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ఇంటి ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంను చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పనస అప్పారావు, చందక గురునాయుడు, చీపురుపల్లి మండల విప్ అధికార్ల శ్రీనుబాబు, కర్లాం సర్పంచ్ బాణన శ్రీనివాసరావు, ఎంపీటీసీలు కొమ్ము పద్మజ, బాణన రమణ, మీసాల ఈశ్వరరావు, తవుడు, నిమ్మలవలస ఎంపీటీసీ లక్ష్మణరావు, దేవం పొదిలం సర్పంచ్ చంద్రరావు, గురునాయుడు, కృష్ణ, బంక రామకృష్ణ, మీసాల పైడితల్లి, ముళ్ళు యజ్ఞంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి దశమ వార్షికోత్సవ మహోత్సవములు

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖినదీ తీరాన వెలసిల్లిన బొబ్బిలి రాజుల ఆరాధ్యదైవం రుక్మిణీ సత్యభామసమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంతోపాటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలలో దశమ వార్షిక మహోత్సవములు మంగళవారం నుండి జరుపబడునని ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, నిర్వహకులు చెలికాని గోపాల కృష్ణలు తెలిపారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీశోభకృత్ నామ సంవత్సర చైత్ర శుక్ల త్రయోదశి నుండి చైత్ర బహుళ పాద్యమివరకు ఈ మహోత్సవములు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం నిత్యారాధనం, అష్టోత్తర కలశాభిషేకం, తిరువీధి, విశ్వక్సేనారాధన, పుణ్యావచనం, అంకురారోపణం, తీర్థ ప్రసాద గోష్ట జరుగుతోందని చెప్పారు. బుధవారం నిత్యారాధనం, అగ్నిప్రతిష్ఠ, పతాకప్రతిష్ఠ తీర్థ ప్రసాద గోష్ట, సుదర్శన నారసింహ యాగం తీర్థ ప్రసాద గోష్ట, నిత్య హెూమములు ఉంటాయని తెలిపారు. గురువారం నిత్యారాధనం, నిత్య హెూమములు, తీర్థ ప్రసాదగోష్ట, శ్రీవేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు, తీర్థ ప్రసాద గోష్ట ఉంటాయని చెప్పారు. చివరిరోజు శుక్రవారం నిత్యారాధనం, నిత్యహెూమములు, చూర్ణోత్సవం, వసంతోత్సవం, సువర్ణముఖీనదిలో చక్రస్నానోత్సవం, తీర్థ ప్రసాదగోష్ట, ద్వాదశారాధనలు, పూర్ణాహుతి, ధ్వజపతాక విసర్జన, పవలింపుసేవ తీర్థ ప్రసాద గోష్ట ఉంటుందని తెలిపారు.

వాత్సల్యం పథకానికి 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: జిల్లాలో నిస్సహాయ స్థితిలో ఉన్న అనాధ బాల బాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే వాత్సల్యం పథకానికి ఈ నెల 15వ తేదీ లోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయ గౌరీ తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారికి నెలకు 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతుందని తల్లిదండ్రులు లేని పిల్లలు గానీ, తండ్రి చనిపోయి తల్లితో ఉంటూ చదువు సాగిస్తున్న పిల్లలు గానీ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు గాని ఈ పథకానికి అర్హులని అన్నారు. ఇప్పటికే గ్రామాలలో ఉన్న అంగన్వాడీల ద్వారా సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసేవారు జనన ధ్రువీకరణ పత్రం, తల్లిగాని, తండ్రి గాని మరణించిన ధృవీకరణ పత్రం, కరోనాతో చనిపోతే దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, సంబంధిత వ్యక్తులు యొక్క ఆధార్, రైస్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం, విద్యార్థి యొక్క పాస్ ఫోటో, స్టడీ సర్టిఫికేట్, విద్యార్థితో జాయింట్‌గా ఉన్న బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలతో ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - బెలగాం : పని హక్కును సాధిద్దాం - ఉపాధి పథకాన్ని కాపాడుకుందాం అని అఖిల భారత గ్రామీణ, వ్యవసాయ, కార్మిక సంఘం (అయర్ల) జాతీయ కార్యవర్గ సభ్యులు మద్దిల మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ప్రజాజాత కార్యక్రమం అయర్ల జిల్లా కార్యదర్శి పి.సంగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి ప్రధాన రహదారి గుండా వెళ్లి మండల పరిషత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎండిఓ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు అందించి 200 పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలన్నారు. ఈ మేరకు ఈనెల 17వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు తామడ సన్యాసిరావు, దున్న శ్రీనివాసరావు, దామోదర్ంం పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

విశాలాంధ్ర - డెంకాడ: డెంకాడ మండల పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎంపీపీ టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు అధ్యక్షతన నాలుగు మండలాలకు చెందిన ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కరోత్ బంగార్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జులు బూత్ కన్వీనర్లు రాబోయే 2024 ఎన్నికలకు రథసారథులని కాబట్టి ప్రతి ఒక్కరు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏ విధంగా అందరూ సమిష్టిగా కలిసి పనిచేశారని రానున్న రోజుల్లో అలాగే అందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు మాట్లాడుతూ వైసీపీ హయాంలో అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పన్నులు పెంచేసారని రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు, నెల్లిమర్ల మండలం టీడీపీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, భోగాపురం మండలం టీడీపీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్‌రావు, విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు, నెల్లిమర్ల నగర పంచాయతి అధ్యక్షులు బైరెడ్డి లీలావతి, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి గేదల రాజారావు, రాజప్పన్న, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు చీకటి సుహాసిని, విక్రమ్ జగన్నాథం, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంఛార్జిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

కోలాటంపై శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - బొబ్బిలి : యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నుండి కోలాటం కళా రూపంపైన శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయని అధ్యక్షుడు ఎం.విజయ మోహనరావు తెలిపారు. స్థానిక రఘు జూనియర్ కళాశాలలో అన్ని వయస్సుల వారికి ఉచితంగా నెలరోజుల పాటు కోలాటం కళారూపంపై అనుభవజ్ఞులైన సీనియర్ కళాకారుల చేత శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సాంప్రదాయ నృత్య రీతులతో కూడిన ఆధ్యాత్మిక, జానపద, సినీ కోలాటాలను, టీవీ నటుడు, నృత్య దర్శకుడు జి.కరుణకుమార్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆసక్తి కలిగిన ఔత్సాహిక కళాకారులు 9440 744741 నంబరులో తమను సంప్రదించాలని కోరారు. ఇందులో ఆనందోబ్రహ్మ కోఆర్డినేటర్ కరుణ్ కుమార్, శిక్షణ పొందుతున్న తొలి బ్యాచ్ హరివిల్లు కోలాటం గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

వాలంటీర్లు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలి

మండల వైఎస్ఆర్ కన్వీనర్ రవి కుమార్

విశాలాంధ్ర - జామి : మండలంలో సోమవారం చింతాడ గ్రామంలో గృహ సారథులు, వాలంటీర్లు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలని మండల వైయస్సార్ కన్వీనర్ గొర్లె రవికుమార్ అన్నారు.సోమవారం చింతాడ గ్రామములో ఆయన ఆధ్వర్యంలో వాలంటీర్లు, గృహసారధుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7తేది నుండి 14 వరకు మీ వార్డుకు ముగ్గురు వాలంటీర్లు, గృహసారధుతో మీ పరిధిలో ఉన్న 50 కుటుంబాలకు కలిసి మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలతో సంక్షేమ ఫలాలను పేదలకు నేరుగా అందిస్తున్నారని అర్హత ఉండి ఫలాలను అందని వాళ్ళను గుర్తించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతాడ గ్రామ సర్పంచ్ ఏ. సుబ్రహ్మణ్యం. జెసిఎస్ మండల కన్వీనర్ చంద్రు నాయుడు, అల్లు అప్పలనాయుడు , వైయస్సార్ యూత్ నాయకుడు పెన్నింటి రవికుమార్, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించిన జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - విజయనగం: రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ట్విట్టర్ వేదికగా గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారిని టాగ్ చేస్తూ సంతకవిటి - పొందూరు మార్గమధ్య 10వ తరగతి విద్యార్థుల పరీక్షలు కొరకు తాత్కాలికంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరగా.. చిన్న శ్రీను గారు తక్షణమే స్పందిస్తూ శ్రీకాకుళం ఆర్టీసీ ఆర్ఎం తో మాట్లాడి 10వ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులు కొరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని అప్పయ్యపేట విద్యుత్ సబ్ స్టేషన్లో పనుల దృష్ట్యా మంగళవారం మండల కేంద్రములో విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ కోట్ల సోమేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని గమనించి సహకరించాలని కోరారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తిరిగి విద్యుత్ పునరుద్ధరణ ఉంటుందని తెలిపారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - కురుపాం: మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో పదిపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరు అయ్యారని మండల విద్యాశాఖాధికారి ఎన్.సత్యనారాయణ తెలిపారు. కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 154మంది 7గదుల్లో పరీక్షలు వ్రాస్తున్నారని పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ గా రాధాకృష్ణ డిపార్ట్ మెంట్ అదికారిగా ఎన్. తిరుపతి రావు ,ఎపి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 230 మంది పదిగదుల్లో వ్రాస్తున్నారని చీఫ్‌గా సుందరరావు ,డిపార్ట్మెంట్ అదికారి గా టి.ప్రసాద్ ,ధర్మలక్ష్మీపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కేంద్రంలో 286మంది ఉండగా మొదటి పరీక్ష కు ఒకరు గైర్హాజరు అయ్యారని, 12గదుల్లో పరీక్షలు నిర్వహణ చీఫ్ గా బి.భీముడు ,డిపార్ట్మెంట్ అదికారి గా కె.ముత్యాలు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

హరిత రాయబారులు ధర్నా

విశాలాంధ్ర - గజపతినగరం: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గజపతినగరం మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల వేతనం ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరిత రాయబారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమానికి 199 వినతులు

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 199 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 140 ఉన్నాయి. హౌసింగ్ కు 12, మున్సిపల్ శాఖ కు 06, వైద్య శాఖ కు 3, డి.ఆర్.డి.ఏ కు 17 కాగా మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జె.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మలత, సూర్యనారాయణ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

నవజాత శిశువులపై జాలి చూపండి

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రిలోని నవజాత శిశువులపై జాలి చూపించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జనసేన పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, మహేశ్వర అజయ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలసి జిల్లా ఆసుపత్రిలో స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్ సియు) సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువుల సంరక్షణకై జిల్లా ఆసుపత్రిలో ఎస్ఎన్‌సియు ఏర్పాటు చేశారని, దీనిలో గత కొంతకాలంగా ఎసిలు పనిచేయకపోగా, ఫ్యాన్లు కూడా లేవన్నారు. దీంతో అప్పుడే పుట్టిన పిల్లలు ఓవైపు రోగంతో పోరాడుతూ మరోవైపు ఉక్కబోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, వేసవి వేడిమి ఒకపక్క, రోగం మరో పక్క వేధిస్తుండడంతో విలవిలలాడుతున్నారన్నారు. తక్షణమే ఎసిలను మరమ్మత్తులు చేయించి ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పౌష్టికాహారం తిని ఆరోగ్యంగా ఉండండి

విశాలాంధ్ర - విజయనగరం: గర్భిణీలు, బాలింతలు పిల్లలను అంగన్వాడి కేంద్రాల సిబ్బంది చక్కగా చూసుకోవాలని ఎస్ సి పి సి ఆర్ చైర్పర్సన్ కేసలి అప్పారావు అన్నారు. సోమవారం విజయనగరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వీటి అగ్రహారం కళ్యాణమండపంలో పోషన్ పక్వాడాలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని అందులో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలింతలు గర్భిణీలు, పిల్లలు కోసం ఎంతో ఖర్చు పెట్టి పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తుందని అందువలన ప్రతి ఒక్క లబ్ధిదారులు పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శాంత కుమారి, కార్పొరేటర్ చంద్ర శ్రీనివాస్, సి డబ్ల్యు సి చైర్పర్సన్ జి హిమబిందు, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

నేడు శ్రమదానం: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద్దఎత్తున "శ్రమదానం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం పట్టణానికి జిల్లా కేంద్రంకు ఉండాల్సిన హంగులు ఉండాలన్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకు "శ్రమదానం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, చుట్టుప్రక్కల, ఇతరప్రాంతాల్లో శ్రమదానం జరుగుతుందన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఉద్యోగులను బృందాలుగా విభజించి ఒక్కో బృందానికి ఒక్కో ప్రాంతాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బాగాచేసిన బృందానికి బహుమతులు అందించేందుకు యోచిస్తున్నామని తెలిపారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - తెర్లాం: బెట్టింగ్‌లకు పాల్పడినా, గంజాయి వ్యాపారం చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమేష్‌నాయుడు తెలిపారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడి లోన్ యాప్‌ల ఉచ్చుల్లో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే 91 21109458కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

బాలగుడబలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బందలుప్పి వైద్యాధికారి డాక్టర్ వి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి 60 సంవత్సరాలు ఆ పైబడిన వారు, గర్భిణీలు, చిన్న పిల్లలు, బాలింతలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలమ్మ, 104 సిబ్బంది ఆనందరావు, సంతోష్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సిరులు

విశాలాంధ్ర - పాచిపెంట: అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 పురస్కరించుకుని చిరుధాన్యాల సాగును పెంచాలని, తక్కువ ఖర్చు అధిక దిగుబడి చిరుధాన్యాలతో సాధ్యమని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. ఆజూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ చిరుధాన్యాలతో సిరులు పండించవచ్చని అతి తక్కువ నీటితో అతి తక్కువ ఖర్చుతో వాతావరణ మార్పులను తట్టుకుంటూ అతి తక్కువ కాలంలో రైతులకు ఆదాయాన్ని ఇచ్చే ఏకైక మార్గం చిరుధాన్యాల సాగు అని గిరిజనుల సాంప్రదాయ పంటలుగా చిరుధాన్యాలను పిలవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ నాగమణి, ప్రకృతి సేద్య సిబ్బంది యశోదమ్మ, బాలకృష్ణ, తిరుపతి నాయుడు, సురేష్ రైతులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 110 అమలు చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దేవాలయాల్లో తలనీలాలు తీస్తున్న నాయి బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 110 ద్వారా న్యాయం చేయాలని కోరుతూ సోమవారం దేవాదాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కెఎల్ సుధారాణికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి దుర్గారావు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 110 ద్వారా జిల్లాలో అర్హత కలిగిన దేవాలయాల్లో తలనీలాలు తీస్తున్న నాయి బ్రాహ్మణులకు మేలు జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్రలో పేరుగాంచిన పైడితల్లమ్మ వారి దేవస్థానం అభివృద్ధి పనుల్లో భాగంగా కళ్యాణకట్ట ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘ సభ్యులు పాల్గొన్నారు

పంపిణీ కానీ వైయస్సార్ పింఛన్ కానుక

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి మండలంలోని 25 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాలలో పెన్షన్ లబ్ధిదారులకు ఇంతవరకు వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత తదితర 11,456 మందికి పెన్షన్లు ప్రతినెల ఇస్తున్నారు. ఈనెల 3న పంపిణీ చేస్తారని అవ్వ, తాతలు ఆశగా చూసిన ఇప్పటివరకు పంపిణీ కాలేదు.

అభ్యుదయ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శారదకు ఘన సన్మానం

విశాలాంధ్ర - బొబ్బిలి: విజయనగరం జిల్లా లెండి కాలేజీ లో జాయిన్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వివి జేడీ లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంబీఎస్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విజయనగరం జిల్లాలో వివిధ రంగాలలో సేవలు అందించిన పలు స్వచ్ఛంద సేవ సంస్థలకు జేడీ చేతులు మీదుగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంస్థ మహిళా విభాగం అధ్యక్షురాలు, అభ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్, అభ్యుదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ చింత శారదకి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లెండి కళాశాల సెక్రటరీ శివ రామ కృష్ణ, ప్రిన్సిపాల్ రామి రెడ్డి, ఎన్. స్. స్. పి. ఓ. హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో 127 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు తొలిరోజు 99.22 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో మొత్తం 24,255 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి వుండగా 24,067 మంది హాజరైనట్లు డి.ఇ.ఓ. వెల్లడించారు. 188 మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. తొలిరోజు ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగాయని ఏ ఒక్క విద్యార్థి డిబార్ కాలేదని పేర్కొన్నారు. స్క్వాడ్‌లు 68 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశాయని, జిల్లా పరిశీలకులు, విద్యాశాఖాధికారి 16 కేంద్రాల్లో తనిఖీలు చేశారని తెలిపారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర - రామభద్రపురం: స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం జరిగిన పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. రెండు కేంద్రాలలో 535 మందికి గాను ఇద్దరు విద్యార్థులు హాజరు కాలేదు. సీఐ తిరుమలరావు పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎస్సై సురేందర్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముమ్మరంగా పారిశుధ్యం పనులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లోని కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగింపునకు సోమవారం శ్రీకారం చుట్టారు. వావిలపాడులో అపారిశుద్ధ్యం అనే శీర్షికన ఈనెల 3న ప్రచురితమైన వార్తకు స్పందించిన వావిలపాడు పంచాయితీ ఇంచార్జి కార్యదర్శి కన్నంనాయుడు యుద్ధప్రాతిపదికన గ్రామంలో పారిశుధ్యం పనులకు శ్రీకారం చుట్టారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కన్నంనాయుడు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వీధులను పరిశుభ్రంగా తీర్చిదిద్ది ప్రజారోగ్యంను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలోని ఆదర్శ పాఠశాల, పెరుమాలి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పది పరీక్షా కేంద్రాన్ని తహశీల్దార్ రాజేశ్వరరావు తనిఖీ చేశారు. అత్యవసర సేవలకు వైద్య సిబ్బంది కూడా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎటువంటి చూచి రాతలు రాయకుండా చూడాలని అన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రం పరిధిలో సెక్షన్ 144 అమలులో ఉన్నందున గుంపులుగా తిరగకుండా ఉండాలని అన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతగా కురుపాం

విశాలాంధ్ర - కురుపాం: మండలంలోని గుమ్మడి గూడ పంచాయతీ దండుసూరలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా కురుపాం జట్టు నిలిచింది. సోమవారం మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్‌కి హాజరై టోర్నీ విజేతగా నిలిచిన కురుపాం జట్టుకు ట్రోఫీ, రూ.20 వేలు నగదు, రన్నర్ గా నిలిచిన గుమ్మిడిగూడ జట్టుకు రూ.10వేలు నగదు షీల్డును వైసీపీ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు అందజేశారు. యువత విద్యతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని, దేహదారుఢ్యం, ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ యువత పెద్దలు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈఓ ఆకస్మిక సందర్శన

విశాలాంధ్ర - వంగర: మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని డిప్యూటీ డిఇవో తిరుపతి నాయుడు, తహశీల్దార్ ఐజాక్ తెలియజేశారు. సోమవారం తిరుపతి నాయుడు, ఐజాక్‌లు 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో వంగర, ఎం.శీతారాంపురం, మడ్డువలస కేంద్రాలను సందర్శించారు. అనంతరం పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. 12 పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. చీఫ్‌సూపరింటెండెంట్ తప్ప పరీక్షా కేంద్రంలోకి ఎవరినీ మొబైల్ ఫోన్లు అనుమతించలేదు. ఎస్.ఐ బి.లోకేశ్వరరావు బందోబస్తును ఏర్పాట్లును చేశారు.

మత్తు,మాదక ద్రవ్యాలపై నిఘా ఉండాలి: కలెక్టరు, ఎస్పీలు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో మత్తు, మాదక ద్రవ్యాలపై పటిష్ఠమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. మాదక ద్రవ్యాల జాడ్యం సమాజంలో పెరుగుతుందని, ఆదిలోనే అరికట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. మత్తు, మాదక ద్రవ్యాలు యువతను అన్ని విధాలా నిర్వీర్యం చేస్తుందని ముఖ్యంగా పెద్ద నగరాల్లో ప్రమాదకర స్థాయిలో ఉందనితెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన ఆరోగ్య ప్రమాదాలు, చట్టపరంగా పడే శిక్షలపై అవగాహన లేకపోవడం వంటి అంశాల వలన మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని చెప్పారు. యువత మానసిక బలహీనతకు లోను అవుతున్నారని, తద్వారా సమాజంలో నేరాలకు అవకాశం కలుగుతుందన్నారు. వీటిపై నియంత్రణ పక్కాగా ఉండాలని, విద్యా సంస్థలలో అధిక సంఖ్యలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అనాలోచిత నిర్ణయాల వలన భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నాయని అన్నారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలు, కొండ శిఖరాలపై గంజాయి, ఇతర మత్తు, మాదక ద్రవ్యాల పంటలు పండించే అవకాశాలు ఉంటాయన్నారు. మత్తు, మాదక ద్రవ్యాలు ఎక్కడ ఉన్నా కమిటీ సభ్యులు గమనించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ. దిలీప్ కిరణ్, జిల్లా అటవీ అధికారి ప్రసూన, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగన్నాథరావు, జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారి ఏ.లావణ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి. సూర్యనారాయణ, విద్యాశాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర రావు, పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై రాజకీయ కక్ష సాధింపా....

విశాలాంధ్ర - వేపాడ :- మండల పరిషత్ అధికారులు రాజకీయ కక్ష సాధింపుతో దళిత మహిళ వాలంటీరును విధుల నుండి తొలగించారని ఉత్తరాంధ్ర మాల మహానాడు అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంమైన వేపాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కుమ్మపల్లి జంక్షన్ వద్ద గల ఆర్ ఎం బి స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నౌడు అరుణ సర్పంచ్ భర్త నవుడు శ్రీను, జూరెడ్డి శ్రీను ఆయన భార్య జూరెడ్డి సత్యవతి (వాలంటీర్)తదితరులు విగ్రహ ఏర్పాటుపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు నిర్వాహకులపై దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థలో వాలంటీరుగా విధులు నిర్వర్తిస్తున్న జూరెడ్డి సత్యవతి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని నేల కూల్చేందుకు ప్రయత్నం చేయడంతో పాటు నానా దుర్భాషలు తిడుతూ అవమానపరిచారని ఈ విషయమై వల్లంపూడి పోలీస్ స్టేషన్ లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిన విషయం తెలిపారు. వాలంటీరై ఉండి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచిన జూరెడ్డి సత్యవతిని నేటి వరకు అధికారులు విధుల నుండి తొలగించకపోగా ఆమెపై ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఎస్సీ మహిళ అయిన కణితి శైలజను రాజకీయంగా తొలగించడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉత్తరాంధ్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి దేండేటి దేముడు, సభ్యులు బొత్స దేముడు,జిల్లా కార్యదర్శి కణితి విజయ్,జిల్లా ఉపాధ్యక్షులు జిమ్ వెంకట్రావు, ఉత్తరాంధ్ర మాల మహానాడు సభ్యుడు రిట్టపల్లి పెంటయ్యతదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నుంచి బాలలను దూరం చేసేందుకు సంయుక్త కార్యాచరణ

జాతీయ బాలల కమిషన్ సభ్యుడు డా.ఆర్.జీ.ఆనంద్

విశాలాంధ్ర - విజయనగరం: బాలల కోసం ప్రతి జిల్లాలో అబ్జర్వేషన్ హెూం(పునరావాస కేంద్రం) వుండాలనేది జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ లక్ష్యమని కమిషన్ సభ్యులు డా.ఆర్.జీ.ఆనంద్ చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అబ్జర్వేషన్ హెూంలు లేనిచోట వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణాదిలోని ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి తదితర ఐదు రాష్ట్రాల్లో 22 జిల్లాలను తాను అబర్జర్వేషన్ హెూంల ఏర్పాటు కోసం సందర్శిస్తున్నట్టు పేర్కొన్నారు. చాలా ప్రాంతాల్లో ఇవి లేనట్లు గుర్తించామన్నారు. నగరంలోని జిల్లాపరిషత్ అతిథిగృహంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.ఆనం సోమవారం రాష్ట్ర బాలహక్కుల కమిషన్ అధ్యక్షుడు కేశలి అప్పారావుతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో బాలలపై నేరాలు లేనప్పటికీ బాలల పునరావాస గృహం ఏర్పాటు చేయడం అవసరమని పేర్కొన్నారు. ఒక రోజు జిల్లా ఆకస్మిక పర్యటన కోసం సోమవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న బాలల హక్కుల కమిషన్ జాతీయ సభ్యులు డా.ఆనంద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారిని కలిసి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న చర్యలపై చర్చించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, మహిళాశిశు సంక్షేమశాఖ జిల్లా అధికారిణి శాంతకుమారి, డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు, బాలల హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షురాలు హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

మందిరాలు కంటే మరుగుదొడ్లు అవసరం

ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు

విశాలాంధ్ర - మెంటాడ: మందిరాలు కంటే మరుగుదొడ్లు నిర్మాణం ఎంతో అవసరమని ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు అన్నారు. చింతలవలస గ్రామంలో ఆత్రో, ఎల్ ఐ సి సంస్థలు సంయుక్తంగా సుమారు రూ 5 లక్షలతో ఆరు సామాజిక మరుగుదొడ్లు,బోరు,రన్నింగ్ వాటర్ నిర్మించారు. సర్పంచ్ కలిసెట్టి సూర్యనారాయణ ప్రహరీ గోడను నిర్మించారు. మరుగదొడ్ల ను ఎంపీపీ సన్యాసి నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సంధ్బంగా ఎంపీపీ సన్యాసి నాయుడు మాట్లాడుతూ అందరికీ మరుగుదొడ్లు ఏర్పాటైతే మండలాభివృద్ధికి పెద్ద సూచికగా నిలుస్తుందని అన్నారు. ఆరుబయట మలవిసర్జన జరగకుండా గ్రామస్థులు సహకరించాలని కోరారు.ఆప్రో సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ మండలంలో ఐదు గ్రామాలను దత్తత తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టు గా చింతల వలస గ్రామంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. దత్తత గ్రామాల్లో త్రాగునీరు,ఇరిగేషన్,డ్రైనేజ్ నిర్మాణాలు నిర్మించినట్లు చెప్పారు. పేదలకు మేకలు, గొర్రెలు ,రైతులకు ఉచితంగా గడ్డి విత్తనాలు,కూరగాయలు విత్తనాలు ఉచితంగా అందించి రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి.త్రివిక్రమ రావు,సర్పంచ్ కె.సూర్యనారాయణ గ్రామ పెద్దలు,యువత పాల్గొన్నారు.

తక్షణమే వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - మెంటాడ: రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పని చేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచాలని ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు డిమాండ్ చేశారు. స్థానిక ఎం.ఈ. ఒ ఆఫీస్ వద్ద నిరసన తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు పీఆర్సీ ని అమలు చేసి వేతనాలు పెంచారు. కానీ సమగ్ర శిక్షా ప్రాజెక్టు లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్సి వర్తింప చేయలేదు. నేటికీ వేతనాలు పెంచలేదు. కేజీబివి, సమగ్ర సొసైటీలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం ఆఫ్ టైం స్కేల్ ఇస్తు మూడు జీవోలు ఇచ్చినా నేటికీ అమలు కాని పరిస్థితి ఉందన్నారు. కేజీబివి ఉద్యోగులకు మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేయకుండా 23% జీతాలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ జీఓ రాని పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆర్.చంద్రరావు, పార్ట్ టైం టీచర్స్ జిల్లా నాయకులు ఎం. వెంకటరమణ, ఉద్యోగులు శివ గంగ, సత్యనారాయణ, సత్యవతి పాల్గొన్నారు.

బొగ్గుల దిబ్బ దళితులకు పునరావాసం కల్పించాలి

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: కలెక్టరేట్ కూత వేటు దూరంలో ఉన్న బొగ్గుల దిబ్బ దళితులకు పునరావాసం కల్పించి వారిని ఆదుకోవాలని. కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వ ర్యం లో , సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు మాట్లాడుతూ. ఫిబ్రవరి 10 న విజయనగరం మున్సిపల్ అధికారులు అకారణంగా దళితుల ఇళ్లు కూల్చేసారని. నేటికి 2 నెలలైనా పునరావాసం కల్పించలేదన్నారు. ఇళ్లు లేని 15 మంది పేదలకి లంకాప ట్నం లో ఇళ్లు ఇచ్చిపునరావాసం కల్పిస్తాం అని, ఫిబ్రవరి 12 న కలెక్టర్ , చెప్పినప్పటికీ. నేటికి పునరావాసం కల్పించకపోవడం అన్యాయమన్నారు. గుంకలామ్ లేఅవుట్ లో ఇళ్లు మంజూరు చేసిన వారికీ కట్టుకునే ఆర్థిక పరిస్థితి , లేదని కావున తక్షణమే ఇళ్లు కోల్పోయిన వారికీ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి. రమణమ్మ , అర్ఆనంద్, అప్పల పైడమ్మ రాజు తది తరులు పాల్గొన్నారు..

మొదటిరోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - పార్వతీపురం: పదోతరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టరు ఎస్‌డిపి రమణ ఒక ప్రకటనలో తెలిపారు 10,809 మంది విద్యార్థులకు గాను 10,776 మంది హాజరు కాగా, 33 మంది పరీక్షలకు గైర్హాజరు అయినట్లు తెలిపారు. జిల్లాల్లోని గరుగుబిల్లి మండలములో జిల్లా కలెక్టరు తనిఖీ చేయగా, పాలకొండ డివిజన్ లో సబ్ కలెక్టర్ నూరుల్ మహల్ తనిఖీ చేశారు. ప్రతీ సబ్జెక్టులో ఒక పేపర్ మాత్రమే కావడంతో అటు విద్యార్థులు, ఇటు వారి తల్లిదండ్రులు ఒకింత ఉత్కంఠకు గురిఅవుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలను రాయాలని ఉపాధ్యాయుల కోరుతున్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని డెంకాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రధానమంత్రి టీబీ యుక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో 14 మంది టీబీ పేషెంట్లకు డెంకాడ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది నిక్షయ్ మిత్రాస్ వారి సహకారంతో పౌష్టికాహారాన్ని డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీబీ కంట్రోల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ టీబీ పేషంట్‌కి మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. అనంతరం డెంకాడ ప్రభుత్వ ఆసుపత్రికి త్రాగునీరు యంత్రం హెచ్ ఎస్ ఫౌండేషన్ మూర్తి రోజా రమణి రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో వాటర్ ప్యూరిఫైడ్‌ని డెంకాడ ప్రభుత్వ వైద్యాధికారికి పావనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ ఫౌండేషన్ సభ్యులు రెడ్ క్రాస్ సభ్యులు, టీబీ కంట్రోల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జన సమ్మోహనుడు వై.ఎస్.జగన్

విశాలాంధ్ర - వేపాడ: ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సీఎం వైస్ జగన్ జన సమ్మోహనుడుగా నిలిచారని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. మండలంలోని నీలకంఠ రాజపురం సచివాలయ పరిధిలోని నీలకంఠరాజపురం, చిన గుడిపాల గ్రామాలకు చెందిన గృహ సారదులు, వాలంటీర్లతో సోమవారం సమావేశం నిర్వ హించారు.

ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కొత్తవలస మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ మూకల కస్తూరి మాట్లాడుతూ జగన్ వెంటే జనం ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు తథ్యమన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, చిన గుడిపాల సర్పంచ్ భోజంకి రామునాయుడు, ఎన్‌కెఆర్ పురం సర్పంచ్ గొటివాడ దేవి, ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, సచివాలయం కన్వీనర్లు బోజంకి రమణమ్మ, వేచలపు ఈశ్వరరావు, గండి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదలైన పది పరీక్షలు

విశాలాంధ్ర -జామి: మండలంలో సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మండలంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసారు. జామిజెడ్‌పి ఉన్నత పాఠశాలలో 289 మంది, కుమరాం హైస్కూల్‌లో 236మంది, అలమండ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 143మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. సోమవారం పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఎస్‌ఐ జి.వీరబాబులు పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సదుపాయాలను, మరుగుదొడ్లు తదితర సదుపాయాలపై ఆరా తీసారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జెరాక్స్ సెంటర్‌లను మూసివేయించారు.

పరిసరాలు పరిశుభ్రం చేయించిన జోగమ్మపేట సర్పంచ్

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని జోగింపేట గ్రామంలో ప్రతిభా కళాశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసిన దృష్ట్యా సోమవారం పరీక్ష కేంద్రం పరిసరాలను సర్పంచ్ కె.సింహాచలం పరిశుభ్రం చేయించారు. పదో తరగతి పరీక్షలు రాసే విధ్యార్థులకు స్వాగతం దగ్గరుండి చెప్పారు.పరీక్షా కేంద్రం బయట రోడ్డుపై సున్నం జల్లి, సున్నంతో స్వాగతం పలికారు. ఆయనతో పాటు సెక్రటరీ కిరణ్,గ్రామానికి చెందిన క్లాస్ మిత్రలు పాల్గొన్నారని చెప్పారు.

రోడ్డు పక్కన పైపులను ఢీకొన్న బైక్

- తండ్రి, కొడుకులకు గాయాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణ శివారు జలగలబంద సమీపాన విశాఖ-అరకు ప్రధాన రహదారి పక్కన ఉన్న సిమెంటు పైపులను ద్విచక్ర వాహనం సోమవారం రాత్రి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి, కొడుకులకు గాయాలయ్యాయి. దీనికి సంబంధించి ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.కోట మండలం, బొడ్డవరకు చెందిన చిన్నయ్య, ఆయన కుమారుడు రవి ద్విచక్ర వాహనంపై ఎస్.కోట వస్తుండగా జలగలబంద సమీపంలో రోడ్డు పక్కన అమ్మకానికి ఉంచిన సిమెంటు పైపులను బైకు వేగంగా ఢీకొనడంతో తండ్రి చిన్నయ్య తీవ్రంగా గాయపడగా బైకు నడుపుతున్న చిన్నయ్య కుమారుడు రవి స్వల్పంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ చిన్నయ్యకు ఎస్.కోట సీహెచ్సీలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో విజయనగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి డాక్టర్ రాజశేఖర్ రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పెదమానాపురం గ్రామంలో జెడ్పీటిసి రౌతు రాజేశ్వరి, జేఏసీ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర కలిసి సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు, గ్రామ వాలంటీర్లకు సమావేశం నిర్వహించి ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు. అందులో భాగంగా టి బూర్జివలస ,చినకాద, గడసాం గ్రామాల్లో కూడా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించి కిట్లు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో టి బూర్జివలస సర్పంచ్ మంత్రి క్రాంతి కుమార్, వైసిపి నాయకులు నేతేటి వెంకటరమణ పాల్గొన్నారు.



ఖాదర్ బాబా దర్బార్‌లో రంజాన్ మాస 11వ దిన్ ఇఫ్తార్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పవిత్ర రంజాన్ మాస దశమ ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్ లో సోమవారం సాయంత్రం 11వ రోజు ' ఇఫ్తియార్ లంగర్ ' ఘనంగా జరిగింది. దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎం.డీ. ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ప్రేమ పూర్వక ఇఫ్తార్ దావత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు వరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్న ప్రసాదాన్ని అందించారు.